ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాలతో 2025 - 26 విద్య సంవత్సరానికి స్థానిక జడ్పి బాలికోన్నత పాఠశాల ప్లస్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించినట్లు పాఠశాల హెచ్‌ఎం యు.మీనామాధురి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు ప్రభుత్వ కళాశాలలో ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరాలకు గానూ నేటి నుంచి తరగతులు కూడా ప్రారంభమైనట్లు తెలిపారు.

దరఖాస్తులను స్వీకరిస్తున్న హెచ్‌ఎం

నీటి కోసం అష్టకష్టాలు

- పూర్తిస్థాయిలో అందని తాగునీరు
- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న ప్రజలు
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వాలు మారుతున్న ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదు. ప్రజలకు కనీస అవసరాలైన తాగునీటిని పూర్తిస్థాయిలో కల్పించలేని దుస్థితి కొనసాగుతూనే ఉంది. గుక్కెడు నీటి కోసం ప్రజలు అష్ట కష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ గతం కంటే ఈ సమస్య మరింతగా పెరిగిందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. గత నెల 7 నుంచి రెండు రోజులపాటు సిపిఎం ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర నిర్వహించగా పలు సమస్యలను పేదలు ఏకరువు పెట్టారు. యాత్రలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు తాగునీటి సమస్యపై పలువురు వినతి పత్రాలు అందజేశారు.

జిల్లాలో 21 సిపిడబ్ల్యూఎస్, 710 పిడబ్ల్యూఎస్/ఎంపిడబ్ల్యూఎస్ పథకాలు, 3,415 చేతి పంపుల ద్వారా 667 ప్రాంతాలకు తాగునీటి సరఫరా చేస్తున్నారు. వీటిలో 54 ఆవాసాల్లో ప్రతీ వేసవిలో తాగునీటి ఎద్దడి ఉంటుందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే గోదావరి చెంతనే ఉన్నా జిల్లాలో మెట్ట, డెల్టా ప్రాంతాల ప్రజలు ఏటా వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. జల జీవన్ మిషన్ క్రింద చేపట్టిన పనులు నెలలు తరబడి పెండింగులోనే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి నిధులు సక్రమంగా విడుదల కాకపోవడం తోనే ఈ పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నీటి ఎద్దడిని అధిగమిం చేందుకు ఏటా అధికారులు ప్రణాళికలు రచిస్తున్నా ఫలితాలు ఇవ్వడం లేదు. అనేక ప్రాంతాల్లో ఏళ్ళ తరబడి సమస్య తీరని పరిస్థితి నెలకొంది.

ఇవీ సమస్యలు

కాకినాడ శివారులోని డ్రైవర్స్ కాలనీ, అల్లూరి సీతారామరాజు, గోపికృష్ణ కాలనీ, హౌప్ ఐలాండ్ కాలనీల్లో సుమారు 10 వేల మంది జనాభా నివసిస్తున్నారు. వీరంతా ప్రతి ఏడాది తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. వేసవిలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ సరిపోని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయివేట్‌గా తాగునీటిని కొనుగోలు చేస్తూ ఉండడంతో నెలకు రూ.1000 నుంచి రూ.2 వేల వరకు అదనపు భారం పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నడకుదురు, పెనుకుదురు, ఉప్పలంక, తూరంగి ఇతర గ్రామాలకు తాగునీరు అందించేందుకు బుల్లబ్బాయి రెడ్డి నగర్‌లో వాటర్ స్కీం ఉన్నా అక్కరకు రావడం లేదు. అధికారుల పర్యవేక్షణ ఉండడం లేదు. నిధుల కొరతతో మరమ్మతులు లేవు. సరిపడా సిబ్బంది లేకపోవడంతో ఏడు గ్రామాల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుంది. 30 ఏళ్ల క్రితం వేసిన పైపు లైన్లు మరమ్మతులకి గురవుతున్న మార్చడం లేదు. నీరు లీకేజీ అయి కలుషితమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 35 వేల జనాభా ఉన్న తూరంగి పంచాయతీ పరిధిలో 8 అవాసాలున్నాయి. వీటిల్లో మహాలక్ష్మి నగర్ ముఖ్యమైంది. ఈ ప్రాంతంలో సుమారు 2 వేల మంది నివాసముంటున్నారు. అనేకేళ్లుగా సురక్షిత తాగునీరు అందక స్థానికులు అనారోగ్యాలకు గురయ్యి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. పిఠాపురం పురపాలక సంఘంలో అగ్రహారం, మోహన్ నగర్, కుమ్మరవీధి, కొత్తకొంపలు, మోహన్ నగర్, సీతారామపురంలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నారు. అయితే నగర్‌లో కుళాయిలు సక్రమంగా రావడం లేదు. ఒక వేళ వచ్చినా నీరు శుభ్రంగా ఉండటం లేదు. ఏళ్ళ క్రితం నిర్మించిన పైపులైన్లు శిధిలావస్థకు చేరాయి. దీంతో అక్కడక్కడా మురికి నీరు వస్తుంది. గొల్లప్రోలు నగర పంచాయతీలో మూడు దళిత వాడల్లో నీటి సమస్య వేధిస్తోంది. కాకినాడ సిటీ ప్రజలకు తాగునీరు అందించే సామర్లకోట సాంబమూర్తి రిజర్వాయర్ నీటి నిల్వలను ఎడిబి రోడ్డు విస్తరణలో నూతన పైపు లైన్లు మరమ్మతులకు గురవడంతో సమస్యలు ఏర్పడ్డాయి. గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత వేధిస్తోంది. దీంతో అనేక ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు ఏ మాత్రం తీరడం లేదు.

అడుగంటనున్న జలాశయాలు

సామర్లకోట, పెద్దాపురం పట్టణాల ప్రజలకు తాగునీటి సరఫరాకు సామర్లకోటలో వేసవి జలాశయం, మహర్షి సాంబమూర్తి రిజర్వాయర్లు ఉన్నాయి. మహర్షి సాంబమూర్తి రిజర్వాయర్ నుంచే కాకినాడ కార్పొరేషన్ ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తారు. అయితే ఈ జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటుతున్నాయి. గత మూడు రోజులుగా నీటి విడుదల కావడం లేదంటూ అటు ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి గోదావరి కాలువ నుంచి జలాలను మళ్లించి నిల్వలు పెంచుతారు. వేసవిలో నీటిని మళ్లించకపోతే నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రమాదం ఉంది.

రక్షిత మంచినీరు అందివ్వాలి

15వ వార్డు ప్రజలు ఎన్నో ఏళ్ళుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. వార్డులోని ఏడుకాలువలు, కొత్త కొంపల్లో కొత్త పైపు లైను వేయాలి. నేటికీ అక్కడ ట్యాంకర్ ద్వారానే నీటిని సరఫరా చేస్తున్నారు. మోహన్ నగర్‌లో ఆరు నెలల క్రితం టెండర్ అయ్యి సిఆర్ పోయినా సరే నేటికి పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టలేదు. వార్డులో కుళాయిలు ద్వారా కలుషిత నీరు వస్తుంది.

రాయుడు శ్రీనుబాబు, 15వ వార్డ్ కాన్సిలర్, పిఠాపురం

పట్టించుకోవడం లేదు

దళిత కాలనీలో కుళాయిల ద్వారా తాగునీరు సక్రమంగా రావడం లేదు. ఒక వేళ వచ్చినా 15 నిమిషాలకు మించి రావడం లేదు. డబ్బులు పెట్టి మినరల్ వాటర్‌ను కొనుగోలు చేసుకోవాల్సి వస్తుంది. కుళాయి పన్నులు కడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

-సారిక వెలుగమ్మ, గొల్లప్రోలు.

'అగ్నివీర్'పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక విద్యుత్ నగర్‌లోని ఐడియల్ డిగ్రీ కళాశాలలో అగ్నివీర్ ఆర్మీపై అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్మీ రిక్రూటింగ్ అధికారి సుబేదార్, మేజర్ ఎస్.కె.సర్కీ పాల్గొని మాట్లాడారు. సైనికుడిగా పని చేయడమంటే కేవలం డబ్బు కోసం ఉద్యోగం చేయడం కాదని, దానిలో దేశభక్తితో పాటు అనేక వ్యక్తిగత ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. వ్యక్తిత్వ నిర్మాణం, కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, కుటుంబ భద్రత, విద్యావకాశాలు, మాతృదేశంతో పాటు ప్రపంచమంతా తిరిగి చూసే అవకాశం ఉంటుందన్నారు. నాలుగేళ్ళు అగ్నివీర్ సైనిక సేవలు అందించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని, రూ.30 వేలు జీతంతో ప్రారంభమయ్యి 4వ ఏడాది నెలకు సుమారు లక్ష రూపాయల జీతంతోపాటు, రూ.48 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనం పొందుతారని వివరించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాల్లో పోలీస్, సిఆర్‌పిఎఫ్ నియామకాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కూడా ఉంటుందని తెలిపారు. పదిహేడున్నర నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సు కల్గిన అవివాహితులైన స్త్రీలు, పురుషులు అర్హులని అన్నారు. ఉద్యోగం పొందిన నాలుగేళ్ళ వరకు వివాహం చేసుకోరాదని, పూర్తిస్థాయి సైనిక శిక్షణ ఉంటుందని, అర్హతను బట్టి నాలుగేళ్ళ తరవాత కూడా పూర్తిస్థాయి ప్రభుత్వ సైనిక ఉద్యోగులుగా కొనసాగిస్తారని ఆయన అన్నారు. ఎన్‌సిసి అధికారి డాక్టర్ కె.స్వామీజీ మాట్లాడుతూ ఆర్మీ రిక్రూట్‌మెంట్ విషయంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల యువకులు చాలా వెనుకబడి ఉన్నారని అన్నారు. కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ డాక్టర్ పి.చిరంజీవినికుమారి ఈ సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ అధికారులు సుబేదార్ కామన్ సింగ్, హవిల్దార్ అనీష్‌కుమార్, ఎఆర్ఒ పొన్నం గణేష్, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ ఎం.రంజిత్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కెఎస్.వాసు, వైస్ ప్రిన్సిపల్ వి. కామరాజు, మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి ఇ.శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేజర్ ఎస్‌కె.సర్కీ

జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడులో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఉషోదయ పార్కు వద్ద రౌండ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, యుటిఎఫ్ జిల్లా నాయకులు రమణ మాట్లాడుతూ మండలంలో సుమారు 9 పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ప్రతి సంవత్సరం విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. అయితే ప్రత్తిపాడులో జూనియర్ కళాశాల లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రత్తిపాడు కేంద్రంగా జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలఃని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ నాయకులు చవాకుల నర్సింహమూర్తి, కీర్తి మణికంఠ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు లక్ష్మీ, సిహెచ్.వెంకటలక్ష్మి, శ్రీను, ఆర్.రామలింగేశ్వరరావు, డి.రాజుబాబు, ఎం.హరిసత్య, డి.శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న గంగాసూరిబాబు

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - కరప

కరప గ్రామంలో డ్రెయినేజీలు, కల్వర్టులు నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎంపిడిఒ ఎం.అనుపమ తెలిపారు. కరప గ్రామంలోని నక్కవారిపేట, పల్లపు వీధిలో కల్వర్టు, గంటలమ్మ గుడి సమీపంలో డ్రెయినేజీ సమస్యలను ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి ఎంపిడిఒ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎంపిడిఒ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో నెలకున్న సమస్యలను పరిశీలించారు. నక్కవారిపేటలో మురుగు నీరు బయటకు పోయేందుకు తాత్కాలికంగా అవుట్ లైట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పల్లపు వీధిలోని డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ల శివకుమార్, చీకట్ల వెంకటలక్ష్మి, కుమారి, సత్యవతి పాల్గొన్నారు.

సమస్యలను తెలుసుకుంటున్న ఎంపిడిఒ అనుపమ

నిర్ణీత గడువులోగా అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ, పిఠాపురం

పిజిఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జెసి రాహుల్ మీనా, డిఆర్ఒ జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్య నారాయణ, జడ్‌పి సిఇఒ లక్ష్మణరావు, సిపిఒ పి.త్రినాథ్, బిసి కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కెఎస్ఇజెడ్ ఎస్‌డిసి కెవి.రామలక్ష్మిలతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో 478 ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్‌లో అందిన వినతులను సకాలంలో పరిష్కరించా లన్నారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. అలాగే పిఠాపురం పాడా కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్జీదారుల నుంచి పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 67 అర్జీలు వచ్చాయని తెలిపారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - గండేపల్లి

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు యుటిఎఫ్ చేస్తున్న కృషిని ఎంపిపి చలగల దొరబాబు అభినందించారు. సోమవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని మురారి గ్రామంలో ప్రయివేటు పాఠశాలలు వద్దు...ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అంటూ ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపితోపాటు, గ్రామ సర్పంచ్ కుక్కల ఆనంద్, ఉప సర్పంచ్ జాస్తి వసంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కన్నా ముందు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలను బలోపేతానికి కృషి చేయడం అభినంద నీయమన్నారు. సోమవారం ఒక్కరోజు 21 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పినందుకు కృతజ్ఞతులు తెలిపారు. ఉపాధ్యాయుల కృషిని ఎంఇఒ కెహెచ్.నాయక్, హెచ్‌ఎం ఎస్.అమ్మాజీ, యుటిఎఫ్ నాయకులు లక్ష్మీదేవి, రాజబాబు, పివివి.సత్యనారాయణ, పి.నాగేశ్వరరావు, ఆర్.శ్రీనివాసరావు, ఎం.సుభాష్, టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని జగపతినగరం గ్రామపంచాయతీ పరిధిలోని జగపతినగరం, కిర్లంపూడి, చిల్లంగి, వేలంక గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ ఒక పంచాయతీ పరిధిలోని మూడు గ్రామాల్లో రూ.2.30 కోట్లతో రోడ్లును నిర్మించినట్లు తెలిపారు. అభివృద్ధి జరగాలంటే రోడ్ల నిర్మాణం కీలకమని, ప్రణాళిక బద్ధంగా మండలాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం వచ్చిన పది మాసాలలోనే నియోజకవర్గంలో దాదాపు రూ.70 కోట్లు వెచ్చించి రోడ్ల నిర్మించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో కనీసం రూ.7 కోట్లు కూడా ఖర్చు చేసిన పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట రవి, తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబు, టిడిపి మండల అధ్యక్షుడు చదరం చంటిబాబు, సర్పంచ్ గుడాల శ్రీలత, నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల

ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ, మండల పరిధిలో ఏర్పాటు చేసిన పలు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలను ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. సోమవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో లూథరన్ హైస్కూల్లోనూ, మండల పరిషత్ ఆధ్వర్యంలో కాండ్రకోటలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, ఎంపిడిఒ డి.శ్రీలలిత అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభల్లో ఎంఎల్ఎతోపాటు, కుడా ఛైర్మన్ తుమ్మల బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చినరాజప్ప మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి మండల అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, నాయకులు ఎలిశెట్టి చక్రప్రకాష్, తోట రామకృష్ణ, పేకేటి వెంకటేశ్వరరావు, చాగంటి బుజ్జి, పల్లా రవి, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

చలివేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట

వేసవి దష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఎస్ఐ రమేష్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక గాంధీనగరం లారీ స్టాండ్ రోడ్డులో మైత్రి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎండల తాపం అధికంగా ఉన్నందున పాదాచారులు, ప్రజలు వడ దెబ్బకు గురికాకుండా మైత్రి సంఘం ఏర్పాటు చేస్తున్న చలి వేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తుమ్మల ప్రసాద్, మందపల్లి చినబాబు, మంచెం సాయిబాబు, షఫీయుల్లా, రజాల శ్రీను, మొటూరి నగేష్, మడగల శ్యాంకుమార్, ఉప్పులూరి బాపిరాజు, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగను పంపిణీ చేస్తున్న ఎస్ఐ రమేష్‌బాబు

కార్టూ'నిజం'

ఎస్ఎస్ఎస్ఆర్ కిట్లు అందిస్తాం

ప్రజాశక్తి - యంత్రాంగం

కిర్లంపూడి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సరాఫరా చేయబోయే స్టూడెంట్ కిట్లు భద్రపరిచే స్టాక్ పాయింట్‌ను రాష్ట్ర పరిశీలకులు బి.భారతి సోమవారం పరిశీలించారు. కొక్కొండ రామశేషగిరి రావు పంతులు హైస్కూల్లో ఉన్న స్టాక్ పాయింట్‌ను ఆమె పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా సమగ్ర శిక్ష సిఎంఒ చామంతి నాగేశ్వరరావు, ఎంఇఒలు టి.జోసెఫ్, మక్కా చిన్నారావు, హెచ్‌ఎం జిసిహెచ్ఎస్.ప్రకాశరావు, సిఆర్‌పిలు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** పాఠశాలలు తెరిచేనాటికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి 'విద్యార్థి మిత్ర కిట్లు' అందజేస్తామని ఎస్ఎస్ఎ రాష్ట్ర పరిశీలకులు బి.భారతి అన్నారు. సోమవారం స్థానిక ఎస్ఎస్ఆర్ కిట్స్ స్టాక్ పాయింట్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎ జిల్లా పరిశీలకులు చామంతి నాగేశ్వరరావు, ఎంఇఒలు బి.అబ్బాయి, కె.వరలక్ష్మి, హెచ్‌ఎం గణపతిరావు, సిఆర్‌పిలు, పిటిఐలు పాల్గొన్నారు. **సామర్లకోట** పాఠశాలను తెరిచి రోజునే విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ అందిస్తామని రాష్ట్ర పరిశీలకులు బి.భారతి తెలిపారు. స్థానిక జిటిడబ్ల్యూ పాఠశాలలోని స్టాక్ పాయింట్‌ను ఆమె సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న బాల బాలికులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, బ్యాగులు, బెల్టు, బూట్లు, డిక్షనరీలు తదితర వస్తువులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు పి.పుల్లయ్య, వై.శివరామకృష్ణయ్య, హెచ్‌ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న భారతి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి సునీత

రోడ్ల పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పంచాయతీ బొడ్డు చిన వెంకటాయపాలెం, పాత కోరంగి గ్రామాల్లో నిర్మించే రోడ్ల పనులకు ఎంపిపి రాయుడు సునీత సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల విజ్ఞప్తి మేరకు మండల పరిషత్ నుంచి ఆయా పనుల కోసం రూ.16 లక్షల నిధులు కేటాయించి పనులను ప్రారంభిస్తున్నట్లు ఎంపిపి తెలిపారు. రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారునికి సూచించారు. నిధులు మంజూరు చేసిన ఎంపిపికి వైస్ ఎంపిపి కోపనాతి లలిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెయ్యల మంగేష్, జడ్‌పిటిసి దొమ్మేటి శామ్యూల్‌సాగర్, ఎంపిటిసి సభ్యురాలు పోతుల రత్నకుమారి, మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీ నరసింహరాజు, ఎస్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, నాయకులు రాయుడు గంగాధర్, కోడూరి సత్యనారాయణ, పొన్నమండ రామలక్ష్మి, వుంగరాల వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి విజెవి.రమణ పాల్గొన్నారు.

ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

ప్రజాశక్తి - శంఖవరం

అగ్ని ప్రమాదానికి గురైన రెండు కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వైసిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కోరారు. సోమవారం మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన రెండు కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈగల విజయదుర్గ, జడ్‌పిటిసి ఈగల అప్పారావు, మండల కన్వీనర్ నరాల శ్రీను, గౌతు స్వామి, సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు, సకురు గుర్రాజు పాల్గొన్నారు.

బియ్యాన్ని అందిస్తున్న గిరిబాబు

రాము కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి - కోటనందూరు

వైసిపి నాయకుడు కురందాసు రాము కుటుంబ సభ్యులను తుని నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు లంక కృపానందం, ఇతర నాయకులు సోమవారం పరామర్శించారు. రాము తల్లి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో రామును వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గరిసింగ దొరబాబు, జగటాల వీరబాబు, తరిపే సత్తిబాబు, కోఆప్షన్ సభ్యులు జగటాల కోటసత్తిబాబు, నాయకులు గారా శ్రీను, సూరిబాబు, విజయ్, నేతల శివ, బండి నాని, ప్రసాద్ పాల్గొన్నారు.

రాముతో మాట్లాడుతున్న వైసిసి నాయకులు

నేరాలు ఘోరాలు

రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనాలు

21 క్వింటాళ్ల బియ్యం సీజ్

ప్రజాశక్తి - రాజానగరం

పౌర సరఫరాల శాఖ చౌకధరల దుకాణాల ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అక్రమంగా మూడు వాహనాల్లో తరలిస్తుండగా పట్టుకున్నామని రాజానగరం డిప్యూటీ తహశీల్దార్ గొలుగూరి బాపిరాజు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.9,93,600 ఉంటుందన్నారు. జాతీయ రహదారి జిఎస్ఎల్ మెడికల్ కళాశాల సమీపంలో మూడు వాహనాల్లో రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం అందడంలో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. మొదటి వాహనంలో 15,390 కేజీల బియాన్ని, రెండో వాహనంలో 3,670 కేజీలు, మూడోవాహనంలో 2,540 కేజీల బియ్యాన్ని పట్టుకున్నారు. గొల్లప్రోలుకు చెందిన ఆకుల స్వామి, పెద్దాపురం మండలం గోరంట్ల గ్రామానికి చెందిన కోరుకొండ అబ్బిరాజు, కోన బాలరాజులను అదుపులోకి తీసుకున్నారు. ఈ బియ్యం విలువ సుమారు రూ.9,93,600 ఉంటుందన్నారు. బియ్యాన్ని, మూడు వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశామని తెలిపారు.

బైకుల చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉప్పాడ నాయకర్ కాలనీకి చెందిన సూరాడ బాబు(20), చింతకాయల ఏసుబాబు (21) అరెస్టు చేసి వారి నుంచి 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గొల్లప్రోలు, తొండంగి, పిఠాపురం టౌన్, కాకినాడ మండలాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన కేసుల్లో వీరు ముద్దాయిలుగా గుర్తించినట్లు తెలిపారు వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకి తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాలువలోకి దూసుకెళ్లిన స్కూల్ వ్యాన్

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చెందుర్తి గ్రామంలో ఒక స్కూల్ వ్యాన్ అదుపుతప్పి కాలువలోకి దూసుకుపోయింది. పట్టణంలోని బైపాస్ రోడ్ లోని పిఎంఆర్ స్కూల్ వ్యాన్ విద్యార్థులను ఎక్కుంచుకుని చెందుర్తి వెళ్లి తిరిగి మరో గ్రామానికి వెళ్లే క్రమంలో 10 మంది విద్యార్థులతో అదుపుతప్పి కాలువలో తిరబడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులకు గాయాలయ్యాయి. మరో ఇద్దరు విద్యార్థులు కాలువలో నీటిని తాగడంతో వారిని పిఠాపురంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. స్కూల్ ప్రిన్సిపల్ కె.కుమార సుబ్రహ్మణ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం-వాలు తిమ్మాపురం రహదారిలోని పట్టాభి అగ్రో ఫుడ్స్ ఫ్యాక్టరీ డ్రెయిన్లో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించింది. సంఘటనాస్థలాన్ని సిఐ విజయశంకర్, ఎస్ఐ మౌనికి పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయాలపాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...పట్టణంలోని మార్కండేయపురంకి చెందిన పిల్లి అప్పారావు మేకలు కొనుగోలు చేయడానికి మోటార్ సైకిల్పై వెళుతుండగా గొల్లప్రోలు బైపాస్ మార్కెట్ యార్డ్ చెక్ పోస్ట్ వద్ద పిఠాపురం నుంచి కత్తిపూడి వెళుతున్న కారు అతివేగంతో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పిల్లి అప్పారావు తీవ్ర గాయాలపాలయ్యాడు. పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్కు తరలించారు. బాధితుడు కుమారుడు పిల్లి ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఎ అశోక్

అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఎంఎల్ఎ నిధులు రూ. 51లక్షలతో చేపట్టే పనులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో డంపింగ్ యార్డు సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నానని, ఈ విషయంలో ప్రజల పడుతున్న తీవ్ర ఇబ్బందులు తాను అర్థం చేసుకోగలనని అన్నారు. సావిత్రినగర్లో రూ.8.67 లక్షలతో సిసి రోడ్డు, డ్రెయిన్, దరియాలతిప్పలో రూ.9.25 లక్షలతో క్రికెట్ ప్రాకీస్ పిచ్, రూ.13.07 లక్షలతో గుమ్మల్లా వీధి నుంచి బెజవాడవారి వీధి వరకు సిసిరోడ్లు, డ్రెయిన్లు, రూ.6.87 లక్షలతో స్టాబోర్డు కాలనీ నుంచి బెజవాడ గార్డెన్స్ వరకు రహదారి, రూ.12. 13 లక్షలతో సంతోష్ నగర్ లో సిసిరోడ్డు, రూ.4.54 లక్షలతో వికె కాలనీ, మెట్టకూరులో రీడింగ్ రూమ్ లకు భూమిపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్ఛార్జ్ కమిషనర్ కె.రామకృష్ణ, పిడబ్ల్యూడి అధికారులు పాల్గొన్నారు.

సమస్యల్లో గిరిజన తండా

-తప్పని తాగునీటి కష్టాలు
-కన్నెత్తి చూడని యంత్రాంగం
-పట్టించుకోని పాలకులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని గోకవరం పంచాయతీలోని గిరిజన తండా పాండవులపాలెం సమస్యల నడుమ కొట్టిమిట్టాడుతోంది. ఆ గ్రామాన్ని ముఖ్యంగా తాగునీటి సమస్య వెంటాడుతోంది. ప్రతీ నెల 3వ శనివారం గ్రామాల పరిశుభ్రత కోసం స్వచ్ఛంద్రా కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే ఈ గ్రామంలో స్వచ్ఛంధ్ర అంటే ఏమిటో తెలియని పరిస్థితి నెలకొంది.

పాండవులపాలెం గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. డ్రెయినేజీలు ఉన్నా వాటిలో పూడికను తొలగించకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. దీంతో దోమలు, ఈగలు పెరిగిపోవడంతో గ్రామంలోని వీధులు దుర్వాసనతో కంపుగొడుతున్నాయి. పారిశుధ్యం లోపించడంతో ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారు. ప్రజలకు సరఫరా చేసే తాగునీరు సైతం కలుషితం అవుతోంది. కొన్ని నెలలుగా వాటర్ ట్యాంక్ను శుభ్రం చేయకపోవడంతో నాచు పెరిగిపోయి నీరు కలుషితం అవుతోంది. అదే నీటిని ప్రజలకు సరఫరా చేయడంతో రోగాల భారిన పడుతున్నారు. గ్రామ ప్రజలు తమ కష్టాలను చెప్పుకోవాలంటే మండల కేంద్రానికి 15 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిందే. లేదంటే సచివాలయానికి వెళ్లాలంటే సుమారు 12 కిలోమీటర్లు వెళ్లి తమ గోడును వెళ్లబోసుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంచినీటి సదుపాయం సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సమస్యలు చెప్పుకుందామంటే వినే వారి కరువయ్యారనే ఆవేదనను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే తాగునీటి సదుపాయం కల్పించాలని, డ్రెయినేజీల్లో పూడికను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మంచినీటి కుళాయిలకు టేప్స్ లేకపోవడంతో తాగునీరు వృధాగా పోతుందని, కుళాయిలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తా, చెదారం

సమస్యలు వినే వారే లేరు

పాండవులపాలెం గ్రామంలో గిరిజనుల సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారు. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. దోమలు, ఈగలు పెరిగిపోయి ప్రజలు రోగాలభారిన పడుతున్నారు. సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి తమ కష్టాలను తీర్చాలి.

రేచుకట్ల సింహాచలం, పాండవుల పాలెం

తక్షణమే చర్యలు తీసుకుంటాం

పాండవులపాలెంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పారిశుధ్య సమస్యతోపాటు, తాగునీటిని సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం. పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాం.

ఎం.కుమార్బాబు, ఎంపిడిఒ, ప్రత్తిపాడు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

3,062 మందికి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 23 గ్రామాలకు సంబంధించి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 3062 మంది అభ్యర్థులకు వివిధ బ్యాంకుల అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారని ఎంపిడిఒ డి.శ్రీలలిత తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 11 గ్రామాలకు సంబంధించిన అభ్యర్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో 12 గ్రామాలకు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరిగాయన్నారు. సోమవారం 11 గ్రామాలకు సంబంధించి 1902 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. బిసి, కాపు కార్పొరేషన్లు, ఇతర కులాల వారికి రుణ సౌకర్యం కల్పించేందుకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. వీరిలో బిసి కార్పొరేషన్ ద్వారా 30 మందిని, కాపు కార్పొరేషన్ ద్వారా 30 మందిని, ఇతర కులాలకు సంబంధించి ఏడుగురిని ఎంపిక చేస్తారన్నారు.

‘మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు’

ప్రజాశక్తి - తాళ్ళరేవు

పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, మా ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దంటూ సిపిఎం ఆధ్వర్యంలో పోస్టర్ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ నాయకులు ఎం. రాజశేఖర్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒత్తిడి మేరకు ఆదానీ కంపెనీతో ఒప్పందం చేసుకుని స్మార్ట్ మీటర్లను పెడుతుందని అన్నారు. దీనివలన భవిష్యత్తులో విద్యుత్ వినియోగదారులకు చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ ఒప్పందం వలనే వివిధ ఛార్జీల పేరుతో కరెంటు బిల్లులు విపరీతంగా పెంచుతున్నారని, ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి ఈ విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. అనంతరం మా ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దంటూ ఇంటింటికి స్టిక్కర్లు వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, వల్లు రాజబాబు, చల్లా సంతోష్కుమార్, పాలెపు ఈశ్వరరావు, దడాల అబ్బులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

శంకుస్థాపన చేస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

ఆలయ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన

ప్రజాశక్తి - కాజులూరు

స్థానికంగా నిర్మిస్తున్న కృష్ణాలయం నిర్మాణానికి కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం శంకుస్థాపన చేశారు. రోడ్డు విస్తరణలో ఆలయాన్ని తొలగించారు. ఈ నేపథ్యంలో నూతన ఆలయాన్ని నిర్మించేందుకు కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అతి త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తవ్వాలని, ఇందుకు దాతలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాళ్ళ కృష్ణారావు, జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆర్డిఒ శ్రీరమణి ఆదేశించారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం అమలపై జరిగిన డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టాలన్నారు. గర్భస్థ శిశు పిండ లింగ నిర్ధారణ చట్టంపై డివిజన్ పరిధిలోని ప్రతి గ్రామంలో వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ అవగాహన కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహించాలన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ పి.సరిత మాట్లాడుతూ డివిజన్ పరిధిలో గుర్తింపు పొందిన 40 స్కానింగ్ సెంటర్లపై నిరంతరం డెకాయ్ ఆపరేషన్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించబడుతున్నాయన్నారు. డివిజన్ పరిధిలో మార్చి నెలలో రెండు స్టింగ్ (డేకాయ్) ఆపరేషన్లు నిర్వహించగా, 13 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ బి.సత్యవంశీ , డాక్టర్ ఎల్.అనూషరాయ్, జె.రాజేశ్వరి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పళ్ళా వాసవి, అడ్వకేట్ సత్యరవికుమార్, లోక్ అదాలత్ సభ్యుడు కందుల వెంకటాచలం పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీలు

ఆరోగ్య సేవలపై అవగాహన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని తాటిపర్తిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిహెచ్సి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెరుగైన చికిత్స విధానం, ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలు, ఉచిత మందుల పంపిణీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్మశాన అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పెంకేవారిపేట శ్మశాన వాటిక అభివృద్ధికి వాసవి క్లబ్ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త సామా సూర్యప్రకాష్ రూ. 50 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ను లయన్స్ ప్రతినిధులు దుస్సాలువతో సత్కరించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక సుందరంగా తీర్చిదిద్దబడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అపరాల సాగుతో అధిక ఆదాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రతి రైతు అపరాలు సాగు చేయడం ద్వారా వరి పంటలో అధిక ఆదాయం సాధించొచ్చని వ్యవసాయ శాఖ ఎడి కె.బాబూరావు అన్నారు. సోమవారం మండలంలోని పి.మల్లవరం పంచాయతీ గ్రాంటు గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అపరాలు, పచ్చి రొట్ట పైరు సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోత కోసిన తర్వాత భూమి ఖాళీగా వదిలేయకూడదని తెలిపారు. దాళ్వా పంట అనంతరం ప్రతీ రైతూ తప్పనిసరిగా తమ పంట పొలాల్లో అపరాలు సాగు వేయాలని సూచించారు. రైతులంతా పంట పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎఒ ఎన్. మాధవి, సర్పంచ్ పంపన రామకృష్ణ మాట్లాడారు. అనంతరం రైతులకు రాయితీపై అపరాలు, పిఎండిఎస్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అజయ్, సుధ, రాజబాబు, పేరాబత్తుల సాయి, భైరవమూర్తి, సింహాచలం, శ్రీను, సత్తిబాబు, బుజ్జి, వర్మ, ఎంటి ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

రుణం మంజూరు

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన కాకాడ కుమారికి ప్రధానమంత్రి అజయ్ ఉన్నతి స్కీం ద్వారా లక్ష రూపాయల రుణం మంజూరు అయింది. సంబంధిత చెక్కును సోమవారం ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ జగపతినగరంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, నాయకులు గ్రంథం ఈశ్వరరావు, గోడే దొరబాబు, ఎపిఎం ఎస్.వేదకుమారి, తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మర్ శ్యామలకు ఘన సన్మానం

ప్రజాశక్తి - పెద్దాపురం

బంగాళాఖాతంలో 150 కిలోమీటర్లు ఈది రికార్డ్ సృష్టించిన గోలి శ్యామలను సోమవారం స్థానిక ఆదిత్య పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఆదిత్య పాఠశాల కోఆర్డినేటర్ వి.రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెను సాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో శ్యామల అనేక రికార్డులు సాధించారన్నారు. శ్యామల సామర్లకోట వాసి కావటం గర్వకారణమన్నారు. విద్యార్థులు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పిఠాపురం

ఆర్థిక సాయాన్ని అందిస్తున్న నిర్వహకులు

స్థానిక 29వ వార్డులో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వై.నాగేశ్వరరావుకి పిఠాపురం ఎంఎల్ఎ సేవా సంస్థ ప్రతినిధులు రూ.7 వేలు ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కిడ్నీ సమస్యతో బాధపడుతున్న నాగేశ్వరరావు ఎన్నో వైద్య పరీక్షలు, మందులు వాడడం, డయాలసిస్ చేయడం వల్ల ఆర్థికంగా, మానసికంగా చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి వైద్య, ఆర్థిక సాయం చేయాలని కోరారు.

పలు కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి - కిర్లంపూడి

కిర్లంపూడిలో ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను వైసిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సోమవారం పరామర్శించారు. నున్నా వీరభద్రం, పబ్బిరెడ్డి అర్జున్ సోదరుడు నాగేశ్వరరావు, వేగి రామకృష్ణ సోదరుడు రమణ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను గిరబాబు పరామర్శించారు. ఈ పర్యటనలో మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, నాయకులు నాగు, వీరబాబు పాల్గొన్నారు.

పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - తుని

మజ్జిగను పంపిణీ చేస్తున్న రూపాదేవి

పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ ఇన్ఛార్జ్ ఛైర్మన్ కుచ్చర్లపాటి రూపాదేవి ఆధ్వర్యంలో చలివేంద్రాలను ప్రారంభించారు. తొలిరోజు మజ్జిగను పంపిణీ చేశారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో చలివేంద్రాల నిర్వాహణకు మున్సిపాలిటీ నుంచి రూ.5 లక్షలు వెచ్చించినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉచిత మొబైల్ ఫోన్ల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ

బధిర విద్యార్థులకు మంజూరు అయిన మెబైల్ ఫోన్లను కలెక్టర్ షాన్మోహన్ సగిలి సోమవారం అందజేశారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహకార సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఆరుగురు బధిరులకు రూ.15 వేలు విలువైన మొబైల్ ఫోన్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఒ లక్ష్మణరావు, సూపరింటెండెంట్ శ్రీరామ్ పాల్గొన్నారు.

గర్భిణులు తప్పక పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని డాక్టర్ పుల్ల దేవిస్వప్నిక అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎపి మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని రాగంపేటలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలతో సమావేశం జరిగింది. యూనియన్ నాయకులు సి.వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భిణులు పండ్లు, ఆకుకూరలు, మాంసం కృతులను సమృద్ధిగా తీసుకోవాలని, గుడ్లు, పాలు క్రమం తప్పకుండా ప్రతిరోజు తీసుకోవాలన్నారు. బాలింతలు అన్ని రకాల ఆహారాన్ని తీసుకోవచ్చని, బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లిపాలను ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీపద్మ మాట్లాడుతూ ప్రతి నెల బరువు పెరిగేలా బిడ్డలకు పౌష్టికాహారం అందించాలని కోరారు. ఎపిఎంఎస్ఆర్యు ఆధ్వర్యంలో పండ్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, ఎపిఎంఎస్ఆర్యు నాయకులు వర్మ, అప్పారావు, స్వామి, శ్యామ్, శ్రీనివాస్, ప్రేమ్, గణేష్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ దేవిస్వప్నిక

దస్తావేజులు పోయినవి

గుమ్మాపు వెంకన్న, తండ్రి: సందయ్య, ఇంటి నెం.2-14, అంబేద్కర్ వీధి, అట్లపాడు, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా అను నేను నా ఒరిజినల్ డాక్యుమెంట్ నెం:294/1978రు గల డాక్యుమెంట్ను టూ వీలర్ మీద తీసుకొని నిడదవోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళుతండంగా దారిమధ్యలో పడిపోయినవి. ఎంత వెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

ఒరిజినల్ లింకు దస్తావేజులు పోయినవి

నా క్లయింటు కృష్ణా జిల్లా, వుయ్యూరు వాస్తవ్యులు **శ్రీ మదిరి కార్నెలియస్ గారి కుమారుడు శ్రీ వెంకట శశికుమార్** ఇచ్చిన సంజాయిషీ ప్రకారం నా క్లయింటు యొక్క **ఒరిజినల్ లింకు దస్తావేజులు** (1) **8045/2014,** Dt. **20-10-2014, SRO,** భీమవరం, (2) **4218/1987, Dt. 25-11-1987, SRO,** భీమవరం నెంబర్లు గల ఒరిజినల్ లింకు దస్తావేజులు నా క్లయింటు కవరులో పెట్టుకొని **ది. 28-3-2025వ తేదీన** రాజమండ్రి ప్రకాష్ నగర్లోని ఉన్న జంబో జిరాక్స్ వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా రాజమండ్రి ప్రకాష్ నగర్ రౌండ్ పార్క్ వద్ద పడిపోయినవి. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవల సిందిగా కోరుచున్నాము. తెలియపర్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

యిన్నమూరి బాలసుబ్రహ్మణ్యం
దినేష్ రామినీడి, అడ్వకేట్స్
డో.నెం. 31-1-2/1, జె.పి.రోడ్,
రాజమండ్రి, సెల్: 97008 45909

IN THE COURT OF HON'BLE V ADDL. JFCM :: KAKINADA
O.S. 28/2023

Between:
ADAPA RAMACHANDRA RAO
S/o. Surya Prakasa Rao,
D.No. 5-1, Dugguduru Village,
Kajuluru ...Plaintiff
and
BEJAWADA SRINIVASA RAO
S/o. Bapanna Naidu, Lab Assistant,
Balaji Clinic Lab, D.No. 7-3-10,
Bejawada Street, Yanam,
Pondicherry State ...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాదిపై వాది దాఖలు చేసిన దావాలో ప్రతివాది కోర్టువారి నుంచి వచ్చిన దావా సమన్లు వగైరాలు తీసుకొనకుండా కాలయాపన చేయుటమూలంగా శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు ఈ ప్రకటన జారీచేయడమైనది.

సదరు దావా **ది. 17-04-2025 తేదీని పై కోర్టులో ఉదయం గం. 10-30 ని॥లకు** పిలువబడునని, ప్రతివాది స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై వివరణ యివ్వవలసినదని, లేని యెడల మీ పరోక్షంలో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

అవసరాల నాగరాజు
ఆర్.ఎన్.వెంకట్
ఎం.మోహన్కుమార్
కాకినాడ
ది. 04-4-2025 అడ్వకేట్స్, కాకినాడ

CHANGE OF NAME

I, OGURI INDIRA (New Name), W/o JILLELLA ANIL KUMAR, Resident of Door No. 1-103, Mori Village, Sakhinetipalli Mandal, Dr. B.R. Ambedkar Konaseema District , AP. , I Hence by declare that my Name has been changed from **JILLELLA INDIRA** (Old Name) to **OGURI INDIRA** (New Name). Hence all my documents and correspondence will continue With My New Name of **OGURI INDIRA.**

ఇంటర్ మార్క్స్ లిస్ట్ పోయినది

గుడివాడ మండలం, గుడివాడ గ్రామ కాపురస్తురాలు, **గూడపాటి జయ శ్రీ, తండ్రి: కిరణ్** అను నాయొక్క పదవ తరగతి ఒరిజినల్ మార్క్స్ లిస్ట్ ది.01.04.2025వ తేదీన జిరాక్స్ తీయించుకొని నిడదవోలు నుండి గణపతి సెంటర్ దారి మార్గంలో స్కూటీమీద వెళుచుండగా పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

గూడపాటి జయ శ్రీ, తండ్రి: కిరణ్
ఫోన్: 9966911740

గ్రామపంచాయతీ కార్యాలయం, సూర్యారావుపేట

ఠి.క. నెం.04/2025 **టెండరు నోటీసు** తేదీ.04-04-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలంలోని సూర్యారావుపేట గ్రామపంచాయతీ 2025-2026 సం॥రంనకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 17-04-2025 తేదీన ఉదయం 11.00 ల వరకు సూర్యారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయముల కొరకు గ్రామపంచాయతీ పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం.	అయిటమ్ము వివరములు	టెండర ధరావత్తు
1	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (పి.హెచ్. సామాగ్రి) ముగ్గు, బ్లీచింగ్, హైపోక్లోరైడ్ మొదలగు ప్రజారోగ్య సామాన్లు సప్లై చేయుటకు	రూ. 100/-
2	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (పి.డబ్ల్యూ.ఎస్. సామాగ్రి) చేతి పైపులు మరియు కుళాయి విడి భాగములు సప్లై చేయుటకు	రూ. 100/-
3	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన ఎలక్ట్రికల్ సామాగ్రి మరియు విడి భాగములు సప్లై చేయుటకు	రూ. 100/-
4	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన నలుగురు స్వీపర్లు, ట్యాంక్ వాచరు - 1	రూ. 100/-

గమనిక: గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- **శ్రీమతి చింతపల్లి వెంకటలక్ష్మి**
సర్పంచ్, గ్రామపంచాయితీ, సూర్యారావుపేట
అమలాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

సం/- **శ్రీ కోట్ల హరేరామిరెడ్డి**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ
సూర్యారావుపేట, ఆలమూరు మండలం

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 616/2024

Between:
Palika Subramanyam ***...Petitioner***
AND
Nurukurthi Durga Rao and Others ***...Respondents***

R-1: Nurukurthi Durga Rao, S/o. Veeranna, Hindu, age 51 years, Driver of Lorry bearing No. AP 05 TD 0789, R/o. D.No. 68-10/A-22/1, Near Saranya School, Rajeswari Nagar, Gaigolupadu, Kakinada Rural, Kakinada District.

R-2: Kandregula Varalakshmi, S/o. Satyanarayana, Hindu, age 40 years, Owner of Lorry bearing No. AP 05 TD 0789, R/o. D.No. 4-83, Srinagar, Vakalapudi, Kakinada, Kakinada District 533 003.
...1, 2 Respondents

పై నెంబరు పిటిషన్లో 1, 2 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 21-4-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.కుమారి దేవి
ఆర్.మైథిలి
రాజమండ్రి
07-4-2025 అడ్వకేట్స్, రాజమండ్రి